# నీవు తలంచే దానికంటె ఎక్కువ విలువైన వాడవు

## మత్తయి 5:13, పరిశీలన

నేనొక పెట్టి నిండా ఉప్పునూ కొవ్వొత్తినీ వెలుగుకూ, ఉప్పుకూ బదులుగా ఉంచాననుకో. ఉప్పు, వెలుగు అనేవి భూమిమీద చాలా సాధారణమైన వస్తువులు. లోకంలో ఎక్కడికి వెళ్ళినా నీవు అక్కడ ఉప్పును వెలుగును చూస్తూనే ఉంటావు.

ప్రభువు భూనివాస కాల దినములలో కూడా యివి సాధారణంగానే ఉండేవి. బాలుడుగా యేసు, అనుదినం ఆహారంతో ఉప్పు కలపడం, సాయంత్రం వేళ తన తల్లి చిన్న దీపాన్ని వెలిగించడం చూస్తు ఉండేవాడు కాబోలు. అవి ఎంతటి సామాన్యమైనవైనా, వారు పొందదగిన మహాగొప్ప సన్మానాన్ని క్రైస్తవులకు యివ్వడానికి గాను – క్రీస్తు ఉప్పు, వెలుగు అనేవాటిని ఉపయోగించాడు:

> మీరు లోకమునకు ఉప్పయి యున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు. మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండమీద నుండు పట్టణము మరుగైయుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు గాని అది యింటనుండువారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని ఘనపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి (మత్తయి 5:13–16).

ఈ మాటలు కొండమీద ప్రసంగంలో ప్రధానమైన రెండవ భాగమైయుంది. తన ప్రజలనుండి ఏలాటి గుణగణాలు కోరుతున్నాడో, వాటిని ధన్యతలలో సంక్షిప్తం చేశాడు. తరువాత, ఆలాటి ప్రవర్తనవలన కలిగే ఫలితాన్ని గూర్చి ఆయన చెప్పాడు. అలా చెప్పడంలో, "మీరు లోకమునకు ఉప్పయియున్నారు"; "మీరు లోకమునకు వెలుగై యున్నారు" అని ఆయన అన్నాడు. క్రైస్తవ ప్రభావమును తెలుపు శక్తిగల గొప్ప లేఖన భాగమైయుండవచ్చు.

"నిన్ను నీవు తక్కువకు అమ్ముకొనకు" అని నేను కొన్నిసార్లు అంటాను.[1] ప్రాముఖ్యత లేనివాడవని నీకు నీవే తలంచుకొనవచ్చు, కాని నేను నీకొక సంగతి చెప్పనిమ్ము: ఉప్పు, వెలుగు అనేవి బహు ముఖ్యమైనవి. ఉప్పు, వెలుగు అనేవి లేకుండ జీవితం గడవదు. భౌతిక దేహం పనిచేయాలంటే ఉప్పు అవసరం.[2] భౌతిక జీవితం గడవాలంటే వెలుగు అవసరం. సూర్యుడు తటాలున లేకుండా పోయాడంటే, మన గ్రహం పూర్తిగా మంచు గడ్డగా మారిపోతుంది – గంటలలో! క్రైస్తవుడుగా నీవు ఉప్పయి, వెలుగైయున్నావని ప్రభువు అనడంలో, నీవు బహు ముఖ్యమైయున్నావని ఆయన అంటున్నాడు – అంతేగాక, నీవు లేకుండ ఆయన ఉద్దేశాలు నెరవేర్చబడవు.

ప్రతి మనిషికి – పలుకుబడి ఉంటుంది, నీకు కూడా. బహు చిన్నవెంట్రుక దాని నీడను కలిగించునట్లు, ప్రతి చిన్న రాయి నీళ్లలో అలలను రేపునట్లుగానే నీకును ప్రాబల్యం ఉంటుంది – మరియు నీకుండే ఆ ప్రాబల్యాన్ని ప్రభువు తనకొరకు ఉపయోగించుమని కోరుతున్నాడు.

మన లేఖనం వద్దకు తిరిగివెళ్లి, ప్రభువుకు నీవు ఎంత ముఖ్యమై ఉన్నావో చూద్దాం. ఈ ప్రసంగంలో, లోకమునకు ఉప్పయి ఉండడాన్ని గూర్చి మనం చర్చించుదాం. తరువాత దానిలో, లోకమునకు వెలుగైయుండుటను గూర్చి మాట్లాడుకుందాం.[3]

## అభినందనము

"మీరు లోకమునకు ఉప్పయి యున్నారు" అని క్రీస్తు తెలియజేసినప్పుడు, మొదటిగా ఆయన మాటలు అభినందనతో కూడినవైయున్నాయి. "అతడు లోకమునకు ఉప్పయి యున్నాడు" అనే మాటలు యిక్కడ నుండే వచ్చాయి.[4]

యూదా మతనాయకులకుగాని, రోమా సెనెటు వారికిగాని, ఏథెన్సులోని తత్వశాస్త్రవేత్తలకుగాని కాక, తన శ్రోతలకు – వ్యవసాయకులకు, చేపలుపట్టేవారికి, వ్యాపారులకు, వారి భార్యా, పిల్లలకు ఈ మాటలు పలికాడు. లోకంలో "సామాన్య జనులు" అని పిలువబడినవారిని ఆయన ఘనపరచాడు.

"మీరు లోకమునకు ఉప్పయియున్నారు" అనే ప్రతిపాదన లోకాన్ని గూర్చి కొంత తెలియజేస్తుంది, మరియు క్రీస్తు శిష్యులను గూర్చి కొంత చెప్పుతుంది. ఈ మాటల ప్రాముఖ్యతను అభినందించాలంటే, బైబిలు కాలాల్లో ఉప్పు యొక్క ప్రాముఖ్యతను మనం గ్రహింపవలసియుంటుంది.

### ఉప్పు విలువైనది

క్రీస్తు దినాల్లో ఉప్పు విలువగా చూడబడింది. అది తరచుగా వస్తు కొనుగోలులో ఇచ్చు పుచ్చుకొనేదిగాను, కూలికి యిచ్చు జీతంగాను ఉపయోగింపబడింది. "అతడు తన ఉప్పుకు అర్హతగల వాడు" అనే భావనకు యిది మూలం.[5]

"మీరు లోకమునకు ఉప్పయియున్నారు" అని క్రీస్తు అన్నాడు – మరియు ఉప్పుకు విలువ ఉంది. ఇది లోకాన్ని గూర్చి ఏమి చెప్పుతుంది? లోకానికి నిజంగా విలువలేదని యిది తెలుపుతుంది. ఇది క్రైస్తవులను గూర్చి ఏమి చెప్పుతుంది? క్రైస్తవులకు నిజంగా విలువ ఉంది – మరియు లోకానికి ఉన్న ప్రాముఖ్యత క్రైస్తవులనుండి వస్తుంది.

నీవు క్రైస్తవుడవైతే, దేవుని దృష్టిలో నీవు విలువైనవాడవు. నిన్ను నీవు తక్కువకు అమ్ముకొనకు.

### ఉప్పు రుచినిస్తుంది

నేటివలె, ఆ దినాల్లో, ఉప్పు భోజనానికి రుచినిస్తుంది. "ఉప్పులేక యెవరైన రుచిలేనిదాని తిందురా? గ్రుడ్డులోని తెలుపులో రుచికలదా?" అని యోబు అంటున్నాడు

(యోబు 6:6). ఉప్పులేని భోజనము తనకు "హేయములై" యున్నట్టు పూర్వీకు డంటున్నాడు (యోబు 6:7).[6]

ఉప్పుకు ఉన్న గొప్ప విలువను గూర్చి ఈ క్రింది కథ వివరిస్తుంది:

> తన్ను ఎంతగా ప్రేమిస్తున్నారో రాజు తన ముగ్గురు కుమార్తెలను అడిగాడు. లోకంలో ఉండే వెండి బంగారాలకంటె అధికంగా తన్ను ప్రేమిస్తున్నట్టు తన కూమార్తెలలో యిద్దరు తెలియజేశారు. ఉప్పుకంటె తన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నట్టు తన చిన్న కుమార్తె అన్నది. ఆమె జవాబులో రాజు సంతోషించలేదు, ఉప్పునోటికి యింపైనది కాదు గనుక. అయితే, వంటవాడు ఆమె జవాబు విని, తరువాత ఉదయపు భోజనంలో దేనిలోను ఉప్పేవేయలేదట. ఆ భోజనం ఎలా రుచించకుండా ఉందంటే, రాజు దాన్ని అసలు తినలేక పోయాడట. అప్పుడు తన కుమార్తె మాటల్లో ఉన్న శక్తిని అతడు చూడగలిగాడు. అతన్ని ఎంత బాగుగా ప్రేమిస్తుందంటే, అది లేకుండా ఏదీ బాగులేనంతగా ప్రేమిస్తుంది.[7]

"ఉప్పులేని భోజనం" తినవలసివచ్చినవారు, అది లేకుండ తమ భోజనం రుచించడానికి ఎన్నో తంటాలు పడుతుంటారు. ఉప్పుకు బదులు సహాయం చేసేది ఉన్నది వాస్తవమైనా, వంటకానికి "ఉప్పు చేర్చిన దానికి" ఏదీ సాటికాదు.

"మీరు లోకమునకు ఉప్పయి యున్నారు." అది లోకాన్ని గూర్చి ఏమని చెప్పుతుంది? లోకము రుచిలేనిదని చెప్పుతుంది. లోకములో ఉన్నదంతా నిస్సారమైనది, కడకు లోకములో ఉన్నదంతా రుచిలేకుండా పోతుంది.[8] క్రైస్తవుడుగా నిన్ను గూర్చి అది ఏమని చెప్పుతుంది? జీవితానికి మంచి రుచినిచ్చేది నీవేయని అది తెలుపుతుంది. దానికి తక్కువకు అమ్ముడుపోకు.

## ఉప్పుకు పలు విధములైన ప్రయోజనాలున్నాయి

ఉప్పు విలువను గూర్చి ఎక్కువగా చెప్పవచ్చు. ఉదాహరణకు, ఉప్పు దప్పిక గొనజేయును. "గుర్రాన్ని నీటివద్దకు నడిపించవచ్చుగాని దాని చేత తాగించ లేవు" అనే సామెతను నీవు వినియుండవచ్చు.[9] ఆ ప్రతిపాదనకు నీవు కొంత చేర్చవచ్చు: "... కాని దానిచే ఉప్పు తినిపించలేవు" అనేది నేను పసివాడనై ఉండినప్పుడు, జంతు ప్రదర్శనలో నేను అప్పుడప్పుడు ఈ పని చేసేవాడను. ప్రదర్శన శాలలో ఏ జంతువైనా నీరసంగా ఉన్నట్టు కన్పించితే, దాని తిండిలో నేను కొంచెం ఉప్పు వేస్తాను. దీనివలన అది ఎక్కువ నీరు త్రాగుతుంది. ఇది మనకు వర్తింపజేసికోవచ్చు: క్రైస్తవులుగా మనం జీవించే జీవితాల వలన జీవజలము కొరకై తృష్ణను మనం పెంచవచ్చు (యోహాను 4:10-15).

ప్రభువు వారి దినాల్లో ఉప్పు కొన్నిసార్లు పవిత్రతకు గురుతుగా ఉపయోగింపబడేది. పైగా, అది యూదుల బలులతో కలపబడేది (లేవీ. 2:13). ఇదంతా కలిపి క్రైస్తవులను గూర్చి కొంత విలువ ఉన్నట్టు తెలియజేస్తుంది.

## ఉప్పు పరిరక్షించును

బైబిలు కాలాల్లో, ఉప్పు అతి ముఖ్యమైన ప్రయోజనము, దానికి అతి గొప్ప

విలువనిచ్చింది, దాన్ని రక్షక పదార్థంగా ఉపయోగించేవారు. ఆ దినాల్లో, చేపలు, మాంసం వగైరాలను భద్రంగా నిలువచేయటానికి బజారుకు వెళ్లి ఒక రిఫ్రిజిరేటర్‌ను కొనుక్కో లేక పోయేవారు. మాంసం త్వరలో పాడైపోయేది. మాంసం స్వభావం అదే.[10]

నా చిన్న తనంలో, నాకు బాగా జ్ఞాపకం సెలవు దినాలు గడపడానికి మా కుటుంబం ఒక చోటికి పోయాం. (మేము అప్పుడప్పుడు బంధువులను చూడడానికి వెళ్లతాం. అయితే అదంతా నాకు సెలవు దినమని అనిపించదు). ఈ ప్రయాణంలో మాత్రం కారెక్కి తూర్పు దిశగా వెళ్లాం – తూర్పు ఓక్లహోమా, ఆర్కన్‌సాస్‌లో కొన్ని ప్రాంతాలు దాటి వెళ్లాం. మేము వెళ్లినప్పుడు, అవసరతనుబట్టి రిఫ్రిజిరేటర్ ఆపుచేసినందుకు రిఫ్రిజిరేటర్‌లో మాంసం వాసనగొట్టింది. ఆ వాసన పోగొట్టడానికి మా అమ్మ ఎంతో ప్రయత్నించింది. వారాల తరబడి ఆ ఫ్రిడ్జ్ తెరచి ఉంచవలసి వచ్చింది.

నా స్నేహితునికి గారీ అనే ఒక బాబు ఉన్నాడు. అతడొక రోజు వంట చేసికోబోయే టప్పుడు వంటకు సంబంధించిన ట్యూనా చేతిలోనుండి జారిపడి కార్పెట్టు అంతటిమీద పడింది. తాను ఏమిచేసింది తన తల్లిదండ్రులకు తెలియకూడదని గారీ అనుకున్నాడు. గనుక వాక్యూమ్ క్లీనర్‌ను తెచ్చి శుద్ధిచేయ ప్రయత్నించాడు. కొద్ది రోజులు గడిచిన తరువాత ఆ గదిలో వింతైన వాసన కొట్టనారంభించింది – అది ఎక్కడ నుండి వస్తుందో చివరికి కనిపెట్టారు.

మాంసం త్వరగా చెడిపోతుందని నేను మాట్లాడింది నీకు తెలిసిందని అనుకుంటు న్నాను. ప్రత్యేకమైన తయారీ లేకుండ మాంసం చెడకుండ ఉంచడం అంత తేలిక కాదు.

మాంసాన్ని భద్రం చేసికొనడానికి బైబిలు కాలాల్లో ప్రజలు ఏమి చేసేవారు? వారు దానికి ఉప్పును రుద్దేవారు. చేపలవారు తమ చేపలకు ఉప్పు పెట్టేవారు. ప్రజలు ఉప్పు రుచిని అంతగా యిష్టపడతారని కాదు కాని, అది పాడు కాకుండా ఉండాలంటే, దానికి ఉప్పుపెట్టాలి.[11] మిలో కొంతమంది హామ్‌ను ఉప్పుతో[12] చెడిపోకుండునట్లు భద్రము చేసుకొంటారు.

"మీరు లోకమునకు ఉప్పయి యున్నారు" – ఉప్పు వస్తువును చెడిపోకుండా భద్రపరచుతుంది. లోకాన్ని గూర్చి అదేమని చెప్పుతుంది? లోకం చెడిపోతుంది, కుళ్లిపోతుంది, కంపుకొట్టుతుంది. లోకం మనకు యిలా ఎరుకైయుంది. అది ఎంత కళగా నీ కండ్లకు కన్పించినా, అది చెడిపోతూ శిథిలమౌతుంది. లోకం అందంగా ఉన్నట్టు పోజుకూడుతుంది. కాని నీవు దాన్ని సన్నిహితంగా చూస్తే, అదంతా పౌడరు, పెయింట్ మాత్రమే. కళగా కన్పించే రంగుకు అడుగుభాగాన, వాడిపోయిన, ముడతలు పడిన వాస్తవం దాగియుంది.

బైబిలు ఉపదేశాన్ని గూర్చి పరిమితి జ్ఞానమున్న ఎవనికైనా ఈ సత్యం తేటగా కన్పిస్తుంది. లెక్కలు చూపడం అనవసరం.[13] లోకంలోని నైతిక విలువలు తగ్గిపోవడాన్ని చూడు. ఆత్మసంబంధమైన విషయాలలో లోటు, కొరత, యథార్థతలేమి తేటగా కన్పిస్తుంది. అడుగున దాగియున్న దానిని చూచేవానికి లోకం ఆకర్షణీయంగా కన్పించదు.

దీనికి భిన్నంగా, క్రైస్తవుని గూర్చి యిదేమి చెప్పుతుంది? క్రైస్తవులు లోకాన్ని భద్రపరచే శక్తియైయున్నారు.

నా జీవిత కాలంలో, ఈ లోకానికి నిరీక్షణయు రక్షణయునైయున్న పలు విషయాలను నేను చూచాను: విజ్ఞాన శాస్త్రము, విద్య, మనోతత్త్వము, సాంకేతిక పరిజ్ఞానము, శ్రేష్ఠమైన జీవిత వనరులు, చట్టం, సాంఘీక సంస్కరణలు, సైనిక బలం వగైరాలు. మానవుడు వీటన్నిటిలో పురోగమనమును సాధించాడు – కొన్నింటిలోనైతే చెప్పుకోదగిన అభివృద్ధిని కూడా సాధించాడు. అయినా లోకం ఎక్కువ చెడ్డగానే కన్పిస్తుంది. లోకానికి నిజమైన నిరీక్షణ నమ్మకమైన క్రైస్తవులేయని క్రీస్తు ప్రభువు తెలిపాడు.

కొద్ది ఉప్పు ఎక్కువ మాంసపు ముక్కను భద్రం చేయగలదు. అలాగే కొద్దిమంది నమ్మదగిన క్రైస్తవులు సమాజాన్ని భద్రపరచగలరు. సొదొమ, గొమొఱ్ఱాయు అబ్రహామును నీకు జ్ఞాపకమున్నారా (ఆది. 18)? పది మంది – కేవలం పదిమంది నీతిమంతులు మాత్రమే ఉంటే ఆ పట్టణాలు కాపాడబడేవే (వ. 32). సొదొమ గొమొఱ్ఱ లోని చాంబర్ ఆఫ్ కామర్స్‌కు[14] వెళ్లి ఇలా చెప్పడాన్ని ఊహించు, “మీరు సాధించినవి కొన్ని అమోగం, ఈ పట్టణం మరొక దినాన్ని చూడదలచుకుంటే ఆ పర్వతం మీద వెళ్ళి నివసించిన అబ్రహామువలె పదిమందిగా వెళ్లడం శ్రేష్ఠంగా ఉంటుంది.” వారు ఎలా స్పందించి యుండవచ్చు? వారి భావాలు ఏవైనా అబ్రహాము లాంటి పదిమంది ఆ పట్టణాన్ని కాపాడి ఉండవచ్చు.

వెలుగును గూర్చి తరువాత పాఠంలో మాట్లాడుకుందాం. అయితే ఆగి వ్యత్యాసాన్ని చూద్దాం. వెలుగు ఏమి చేస్తుందో అది ప్రభావం కనుపరచుతుంది. ఉప్పయితే అదేమైయుందో దాన్ని బట్టి తన ప్రభావాన్ని చూపుతుంది. నేను వర్ణించిన భద్రపరచే గుణాన్ని చిన్న పరిధిలో నీవు చూచియుండవచ్చు. నీవు నమ్మదగిన దేవుని బిడ్డవనుకుందాం (నీవు అట్టివాడవనే నా నిరీక్షణ). నీవు నీ క్రైస్తవ్యాన్ని డాంబికంగా కనుపరచుకోవు, కాని నీవు ఎవరివో దేనికొరకు నిలబడ్డావో ప్రజలకు తెలుసు. నీవు గదిలోనికి ప్రవేశించగనే, వారి భాష హాస్యప్రసంగాలు మారుతుంటాయి. “మేము ఆ కథ చెప్పలేం, అతని పేరు యిక్కడుంది” అని ప్రజలు అనవచ్చు. నీ ఉనికియే వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. ఉప్పు తన ప్రభావాన్ని కనుపరచుతుంది.

“సాధారణమైన” ప్రజలని లోకం తలంచే వారిని గురించే యేసు ఈ సంగతులను నొక్కి పలికాడు. ఆది భాషలో “మీరు” అనేది నొక్కి పలుకబడింది.[15] “మీరు లోకమునకు ఉప్పయియున్నారు” అని ప్రభువు అన్నాడు. ఈ ప్రతిపాదన యితరులను చేర్చవచ్చు చేర్చకపోవచ్చు. అది తన అనుచరులందరిని చేర్చుతుంది, ఆయన శిష్యులుకాని వారందరిని మినహాయింపు చేస్తుంది. మత, ఆర్థిక, సాంఘీక, రాజకీయ నాయకులను గూర్చి యేసు ఈ సంగతి చెప్పలేదని, అయితే బహు “సాధారణమైనవారై,” తన్ను వెంబడించు ప్రజలను – లోకమునకు ఉప్పయియున్నట్టు ఆయన సూచించాడు.

నీవు తక్కువ ధరకు అమ్ముడుపోకు. నీవు నిజంగానే క్రైస్తవుడవైయుంటే, నీవు చాలా ప్రత్యేకమైనవాడవు – ఎంతో ప్రత్యేకమైనవాడవు!

## ఒక సవాలు

“మీరు లోకమునకు ఉప్పయి యున్నారు” అని యేసు చెప్పినప్పుడు, ఆయన కేవలం

అభినందనగా మాత్రమేగాక, అది ఒక సవ్వాలుగా కూడా దాన్ని ఉద్దేశించారు. ఉప్పుకు విలువ, భద్రపరచే సామర్థ్యం ఉంది. ఎందుకంటె దానికని ఒక ప్రత్యేకమైన గుణలక్షణం ఉంది. క్రైస్తవులుగా మనకు కూడా ప్రత్యేకమైన గుణలక్షణం ఉండాలి. మనం లోకానికి వ్యత్యాసమైన వారమని వ్యక్తపరచవలసియుంది.

> మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ... మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి (రోమా 12:2).
>
> ... యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును (యాకోబు 4:4).
>
> ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో ఉండదు (1 యోహాను 2:15).

మాంసం ఎలాటిదో ఉప్పు కూడా ఆలాటిదే అయ్యున్నట్టయితే, అది మాంసాన్ని భద్రంగా, అంటే చెడిపోకుండ ఉంచలేవు. మనం కూడా లోకం వంటివారమే అయ్యున్నట్టయితే, భద్రపరచగల లక్షణం మనలో ఉండదు. అంటే మనం అసహజంగా ఉండాలని దాని అర్థం కాదు కాని మనం ప్రత్యేకంగా[16] ఉండాలని దాని అర్థమైయుంది.

జనులు మనవైపు చూచి మనలను క్రైస్తవులని అనుకోగలరా?– మనం చేసే పనులను బట్టి, మన మాటలను బట్టి, మనం చర్చించే అంశాలను బట్టి, మన వస్త్రధారణను బట్టి, కష్టాలను మనం ఎదుర్కునే విధానాన్ని బట్టి? క్రైస్తవులుగా మనం మన కుటుంబాలపై ప్రభావం కనుపరచేదాన్ని బట్టి, యితరులతో మనం మసలుకొనడాన్నిబట్టి, మనం ఆటలాడే విధానాన్నిబట్టి ప్రత్యేకంగా ఉంటామా?

మీరు సంఘమునకు ఉప్పయి యున్నారని అనలేదుగాని, "మీరు లోకమునకు ఉప్పయి యున్నారని" గమనించాలి. ఇతరులున్న స్థలంలో మార్కెట్లో, పాఠశాలలో, ఆఫీసులో మనం "ఉప్పుగా" ఉండాలి, యేసు పాపుల స్నేహితుడనబడ్డాడు (మత్తయి 11:19). *Out of the Salt Shaker & into the World*[17] అనే ఒక పుస్తకం ఉంది. ఇతరులపై మేలైన ప్రభావాన్ని కనుపరచగలుగునట్లు సమాజంలోనికి వెళ్లుడంటూ అది క్రైస్తవులకు పిలుపునిచ్చింది.

నీవు ఎక్కడికి వెళ్లినా, నీవు ఎక్కడున్నా, నీవు ఎక్కడికి పంపబడినా, భద్రపరచే దేవుని శక్తిగా నీవు ఉండాలి. దేవుని బిడ్డగా గృహాలను దర్శిస్తావు, స్థలాలకు వెళ్లతావు సంబంధాలు కుదుర్చుతావు, సంధిస్తావు. అది నీకొరకైన దేవుని ప్రత్యేక స్థానం.– ప్రభావాన్ని కనుపరచే నీ ప్రత్యేకమైన స్థలం. అది "లోకమునకు ఉప్పుగా" ఉండవలసిన సవ్వాలును ఎన్నడే మరువకు.

13వ వచనపు చివరి భాగంలో, ఈ సవాలు యొక్క తీవ్రతను క్రీస్తు నొక్కి పలికాడు. "ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును?" అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకేగాని మరి దేనికిని పనికిరాదు. "ఉప్పు నిస్సారమైతే" అని KJV అంది "ఉప్పు తన ఉప్పును పోగొట్టుకుంటే మరి దేనివలన అది ఉప్పగను?" అని NIV అంది.

ఉప్పు దాని ఉప్పు సారాన్ని, ఉప్పటి తనాన్ని రుచిని ఎలా పోగొట్టుకుంటుందో గ్రహించుకొనడానికి మనలో అనేకులకు కష్టంగా ఉంటుంది. ఉప్పు ఎల్లప్పుడు ఉప్పుగానే ఉండబోతుంది. ఒకే ఒక కణం మాత్రమే ఉన్నా, ఆ కణం కూడా ఉప్పగానే ఉంటుంది. సముద్రపు నీటిని ఆవిరి చేయడంవలన ఆ దినాల్లో ఉప్పు ఉత్పత్తి చేసేవారు. ఆ ఉప్పులో మురికి అపరిశుభ్రత ఉంటాయి. నేలపై నుండి ఉప్పును గీరినప్పుడు, ఏదో కొంత యిసుక లేక మట్టి దానితో కలిసిరావడం సహజం. అలా తీయబడిన ఉప్పును ఎండకు బహిర్గతం చేసినప్పుడు, దానిలోనుండి కొంత సోడియం క్లోరైడ్ పోవచ్చు[18] మిగిలిపోయింది ఉప్పుగా ఉంటుందిగాని, దాని పూర్తి విలువతో ఉండదు. ఈ "ఉప్పు" దాని ప్రత్యేకమైన లక్షణాన్ని కోల్పోయింది.

పాలస్తీనాలో మంచి భూమి మాములు కంటె ఎక్కువ ఖరీదుగా ఉంటుంది. పంటలు పండించు కొనడానికి ప్రతి అంగుళాన్ని సద్వినియోగం చేస్తారు. చేలకు మధ్య చిన్న గట్టులు ఉంచుకుంటారు. దాని సారాన్ని పోగొట్టుకున్న ఉప్పును వారు పొలాల్లో పారవేయరు ఎందుకంటె అది భూసారాన్ని పాడుచేస్తుంది. దానికి బదులు ఆ ఉప్పును వారు నడిచే దారుల్లో పోస్తారు. అక్కడ పంటలకు నష్టం కలుగదు. అది "కాళ్లతో త్రొక్కబడుతుంది."

"లోకమునకు ఉప్పయి యున్న" సంగతిని గ్రహించని, తనకున్న అంతర్గత శక్తిని ఉపయోగింప ప్రయత్నించని క్రైస్తవుని ఉదహరించడానికి ప్రభువు ఆ వ్యాఖ్యానం చేశాడు. అలాటి వ్యక్తి "దేనికి పనికిమాలినవాడనే" తీర్మానాన్ని ఆయన చేశాడు.

## ముగింపు

ఉప్పు, వెలుగు: ఈ సాధారణమైన వాటిని తీసికొని క్రీస్తు అమూల్యమైన పాఠాలను బోధించాడు. వచ్చే ప్రసంగంలో మనం "వెలుగును" గూర్చి చదువుదాం. ప్రస్తుతానికి "మీరు లోకమునకు ఉప్పయియున్నారు" అనే దానితో మనమందరం ఇంప్రెస్ అయ్యామని నిరీక్షిస్తున్నా, ఈ మాటలు పలికినప్పుడు క్రీస్తు మనకు అభినందనను యిచ్చాడు. మనం ప్రభువుకు ప్రత్యేకమైన వారం. మనకు విలువ ఉంది. దానికంటె తక్కువకు మనల మనం అమ్ముకోవద్దు.

ఆయన మనకు గొప్ప సవాలులను కూడా యిచ్చాడు. "దేనికి పనికిరానివాడు" అనే దానికంటే ఒకనికి ఏ గొప్ప అవమానముండదు. ఆత్మసంబంధంగా "దేనికి పనికి మాలినవాడననిపించుకో" కోరను. నీవు కోరుకుంటావా? లోకానికి భిన్నమైన ప్రత్యేకమైన జీవితాన్ని జీవింప తీర్మానించుకుందాం. దేవా, "లోకానికి ఉప్పయి" యుండడానికి సహాయం చేయండి"![19]

---

సూచనలు

[1]"తక్కువకు అమ్ముకొనడమంటే," తన విలువ తనకు తెలియదని చెప్పడం. ఒకడు "తనను తక్కువగా యెంచు

కొంటె" తన నిజ విలువను ఎరుగనివాడే. క్రైస్తవులు తమకు తగినదానికంటె ఎక్కువగా తలంచుకొనకూడదు (రోమా 12:3). అదే సమయంలో, తాను పనికిమాలినవాడని కూడా అనుకోకూడదు. విలువ అనేది వ్యక్తిగతమైన దాన్ని బట్టికాక, మనయందు దేవుడుంచిన విలువపై ఆధారపడియుంటుంది. [2]అనారోగులకు ఉప్పులేని ఆహారాన్ని తినమని డాక్టర్లు చెప్తుతారు. అయినా, ఉప్పులేని ఆహారంలో కొంతైనా ఉప్పు చేర్చుకొంటారు. [3]ఈ పాఠాలలో రెండు ప్రసంగాలు ఉంటాయి. ఒకటి ఆదివారం ప్రసంగించుటకు, మరొకటి సంఘకూడికలో ఉపయోగించుటకు. [4]అతడు "లోకమునకు ఉప్పయి యున్నాడు" అనేది ఒకనికి యివ్వగల గొప్ప మర్యాదయై యుంటుంది. [5]ఈ వాక్య ప్రయోగం కొన్ని ప్రాంతాలలో లేనియెడల "ఆయన లోకమునకు ఉప్పయి యున్నాడు" అనేదాన్ని ఉపయోగించు. [6]తన "స్నేహితుల" "ఆదరణ" రుచిలేని భోజనం వంటిదని యోబు అంటున్నాడు. మీ సంభాషణ "ఉప్పువేసినట్టు రుచిగలదిగాను … ఉండాలి" (కొలస్సీ. 4:6). [7]A. C. Dixon, quoted in Leslie G. Thomas, *The Sermon on the Mount: A Series of Studies in the Moral and Religious Teachings of Jesus* (Nashville: Gospel Advocate Co., 1958), 22. [8]"సమతలమైన" అనే ప్రయోగానికి "రుచిలేనిదని" అర్థం ఉన్నయెడల "సమతలమై అంతమగును" అని ఉపయోగించవచ్చు. [9]"తాను చేయగోరని దానిని చేయునట్లు ఎవనిని బలవంతము చేయలేవు" అని దీని భావం. [10]కుళ్ళిన ఆహారంతో అనుభవం ఉంటే దానిని వివరించు.

[11]మాంసమును సంరక్షించడంలో మరొక పద్ధతి "మాంసమును ఎండబెట్టుట." [12]కొన్ని ప్రాంతాలలో ఈ పద్ధతి వాడుకే. [13]మన చుట్టు నున్న ప్రపంచంలో భక్తిహీనత వృద్ధిచెందుతున్న ఉదాహరణలివ్వవచ్చు. [14]ప్రాంతీయ అభివృద్ధికొరకు వ్యాపారంచేయు సంస్థలు పని చేస్తాయి. [15]As is the case with all Greek verbs, the verb "are" in Matthew 5:3 contains an understood subject ("మీరు" అనేది బహు వచనానికి సంబంధించినది). The addition of the Greek word for "you" at the beginning of the sentence has the effect of putting emphasis on that word. [16]విచిత్రమైన నడక/ దుస్తులకు సంబంధించిన ఉదాహరణను ఉపయోగించు. [17]Rebecca Manley Pippert, *Out of the Salt Shaker & into the World* (Downers Grove, Ill.: InterVarsity Press, 1979). [18]సోడియం క్లోరైడ్ అనేది మామూలు ఉప్పుకు సైన్సు పేరు. [19]పాఠాన్ని అవసరతను బట్టి శ్రోతలకు అర్పించవచ్చు.